సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**తేది: 10/05/2019**

## ది ఆదూర్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., ఆదూర్, కేరల - రిజర్వ్ బ్యాంక్ జారీచేసిన నిర్దేశాల గడువు మరొక ఆరు నెలలుపొడిగింపు

రిజర్వ్ బ్యాంక్, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949, సెక్షన్ 35A (సెక్షన్ 56 తో కలిపి), క్రింద **ది ఆదూర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., ఆదూర్**కు నవంబర్ 02, 2018 తేదీన నిర్దేశాలు జారీచేసినది. ఈ నిర్దేశాలు, మే 09, 2019 వరకు అమలులో ఉన్నవి.

ఈ నిర్దేశాలను అనుసరించి, ఖాతాదారులు, సేవింగ్స్ బ్యాంక్/కరెంట్ అకౌంట్/ఏ ఇతర డిపాజిట్ ఖాతా (ఏపేరుతో పిలువబడినా) నుండి, రిజర్వ్ బ్యాంక్ నిబంధనలకు లోబడి రూ. 2,000/- (రెండువేల రూపాయిలు) మించకుండా, విత్‌డ్రా చేయుటకు అనుమతించబడుతుంది. ఇంతేగాక, **ది ఆదూర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., ఆదూర్,** రిజర్వ్ బ్యాంక్ లిఖితపూర్వక అనుమతి లేనిదే, నవంబర్ 02, 2018 తేదీన జారీచేసిన ఆదేశాలను అతిక్రమించి, అప్పులు, రుణాలు జారీ చేయుట/నవీకరించుట; పెట్టుబడులు పెట్టుట; అప్పులు, క్రొత్త డిపాజిట్లు స్వీకరించుటతో కలిపి ఎటువంటి భారము అంగీకరించుట; వారు చేసిన రుణాలు తిరిగి చెల్లించుటకుగాని లేక మరొక కారణంగాగాని ఎటువంటి చెల్లింపులు చేయుట లేక చెల్లించుటకు అంగీకరించుట; రాజీ లేక ఇతర ఒప్పందాలు కుదుర్చుకొనుట; వారి ఆస్తులను అమ్ముట, బదిలీ చేయుట లేక ఇతర మార్గాలలో ఇచ్చివేయుట, చేయరాదు.

ప్రజా శ్రేయస్సుదృష్ట్యా, **ఆదూర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., ఆదూర్**కు జారీచేసిన నిర్దేశాలు మరొక ఆరు నెలలు పొడిగించడం అవసరమని, రిజర్వ్ బ్యాంక్ భావించింది. తదనుసారంగా, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949, సబ్-సెక్షన్ 1, సెక్షన్ 35A (సెక్షన్ 56 తో కలిపి), తమకు దఖలుపరచిన అధికారాలతో, నవంబర్ 02, 2018 తేదీన **ఆదూర్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకుకు** జారీచేయబడి, మే 09, 2019 వరకు అమలులోఉన్న, నిర్దేశాల కాల పరిమితి మరొక ఆరు నెలలు (అనగా మే 10, 2019 నుండి నవంబర్ 09, 2019 వరకు), పొడిగించబడ్డాయని ఇందుమూలముగా ఆదేశించడమెనది. ఈ ఆదేశాలు సమీక్షించవచ్చు. పెన పేర్కొన్న నిర్దేశాల్లోని ఇతర నియమ నిబంధనలలో ఎట్టి మార్పు లేదు.

**శెలజా సింగ్**
డిప్యూటీ జనరల్ మానేజర్

**పత్రికా ప్రకటన: 2018-2019/2649**